
వారిదరి మధ్యా
ముద్దుపెట్టుకునేంత
చనువు పెరిగినా
చివరికి
స్నేహితులుగానే
మిగిలిపోడానికి
కారణం....?




# వెన్నెల వంరక

“న హమ్ తుమే జా”

“ఈ పాట విన్నావా ఎప్పుడన్నా”

“ఊహు తల అడ్డంగా వూపింది

“హేమంత్ కుమార్‌ది. అతని గొంతు చాలా విలక్షణంగా వుంటుంది. ఇక్కడ అతని కంఠంకన్నా పాటలోని భావం మధురమైంది’

“ఏమిటది చెప్పు”

“నేనెవరో నీకు తెలీదు. నువ్వు ఎవ్వరో నాకు తెలియదు కానీ నా ప్రియతమనే స్వర్గం దొరికినట్లు నాకనిపిస్తోంది”

అతని కళ్ళలోకి చూడటానికి ప్రయత్నించింది అప్పటికే అతను సూటిగా తనవంక చూస్తున్నాడు

‘అవును కదూ’ ఆ కళ్ళు ప్రశ్నించాయి.

అవును మెల్లగా గొణుగుతూ తల వాల్చింది

కొన్ని పాటలు కేవలం పాటల్లా వుండవు. మన ఆత్మలే ఎదుట నిల్చి ఘోషిస్తున్నట్లుంటాయి

కాలం బద్ధకంగా నడుస్తోంది బస్సు ఆగి ఆగి వెళ్తోంది

“ఏమన్నా మాట్లాడు”

“ఏం మాట్లాడను?”

“ఏమైనాసరే నువ్విలా నిశ్శబ్దంగా వుంటే ఎన్నో ముఖ్యమైన క్షణాలు వ్యర్థమైపోతున్నట్లుంటుంది నాకు”

తను మాట్లాడలేదు ఎప్పుడూ ఎంతో మాట్లాడే తను అతని ముందు మాట్లాడటానికి ఏమీ లేనట్లే వుండిపోతుంది ఈ మౌనమే ఒకరిగూర్చి ఇంకొకరికి ఎంతో తెలియచెబుతున్నట్లుంది

“మాట్లాడు మాళవికా మాట్లాడు-



ఏమైనా సరే మాట్లాడు. నీ గురించి, నా గురించి నీ యిష్టాయిష్టాల గురించి యింతకుమునుపు నువ్వు చదివిన స్కూలు గురించి. నీ స్నేహితుల గురించి ఏవీ లేకపోతే యీ మరికీ రోడ్డు గురించి యీ డొక్కు బస్సు గురించి."

"నా గురించి చెప్పాల్సిందంతా యింతకు పూర్వమే చెప్పేశాను. యింకేం లేదు"

"ఇంకేం లేదా—హౌ శాడ్"
నువ్విలా మాట్లాడుతుంటే ఎన్ని గంటలైనా వినాలనుంటుంది నాకు"

"ఎందుకు నాదంత గొప్ప కంఠం కాదే"

చిన్నగా నవ్వుతూ చూసింది సుధాంశ్ కూడా నవ్వాడు. యిద్దరి కళ్ళముందూ ఒకేరోజు ఒకే ఘటనా మెదిలాయి.

ఆ రోజు పాటల పోటీలు జరిగాయి. ఫస్టు ప్రైజు గెలుచుకున్న మాళవిక పక్కనే కాకతాళీయంగా నుంచున్నాడు సుధాంశ్! అప్పటికి యిద్దరికీ ముఖ పరిచయం మాత్రమే! అందరూ మాళవికను అభినందిస్తున్నారు చాలా సేపయ్యాక "నీకీ రోజు ఫస్టు వచ్చిందికాదూ కాంపిటీషన్లో" అన్నాడు.

"ఔను" అతను తనతో మాట్లాడటం అదే మొదటిసారి. బస్సులో ఎవరితోనూ కలవకుండా దూరంగా శూన్యంలోకిచూస్తు కూర్చునే అతన్ని నెలపైగా గమనిస్తూనే వుంది

కానీ ఆ బహుమతికి నువ్వు అర్హురాలివి కావు

నివ్వెరబోయింది. మొదటిపరిచయంలో ఒక వ్యక్తి అంత సూటిగా మాట్లాడటం చూసి. కానీ ఎందుకో కోపం రాలేదు. అతని కంఠంలోని గాంభీర్యం అంతరాంతరాలలో తనకంటె బాగా పాడినవాళ్ళు వున్నారు అన్పించడంలో కావచ్చు

"పట్టాభి పాడటం విన్నావా"

"లేదు ఆ సమయంలో బయటికి వెళ్ళాను కానీ చాలాబాగా పాడారన్నారు."

"అతనికొచ్చి వుండాల్సింది"

"కావచ్చు" విచిత్రం తన అహం దెబ్బ తినలేదు

"నాకు నీ పట్ల దురుద్దేశం లేదు కానీ నిజం మాట్లాడటం నా అలవాటు" అన్నాడు

"ఇట్ ఈజ్ గుడ్" అతనివంక మెచ్చుకోలుగా చూసింది

మర్నాడు బస్సు ఎక్కడంలోనే ఆమె కళ్ళు అతనికోసం వెదికాయి. అప్పటికే అతను ఆమెకోసం ఎదురుచూస్తున్నాడు. పలకరింపుగా నవ్వింది

"యూ ఆర్ వెరీ స్పోర్టివ్" అన్నాడు.

"యింటిలో నా స్పోర్టివ్‌నెస్‌కన్నా నీ నిర్భీతి, సూటిదనమే మెచ్చుకోవలసింది"

"నీకు కష్టం కలిగించలేదూ?"

"ఇంజక్షన్ బాధ కలిగిస్తుంది నిజమే కానీ హాని కలిగించదు పైగా మేలు కూడా చేస్తుంది"

"ఎక్కడివున్నా అందరికీ నా [illegible]న్యంగా వుంటావు ఎక్కడినుండి వచ్చావు. యింతకుమునుపు ఎక్కడ చదువుకున్నావు"

చెప్పింది. తను అంతకుముందు చదివిన స్కూలు గురించి, పెరిగిన వూరు గురించి చెపుతుంటే కళ్లలో నీరు తిరిగాయి

"ఐ మిస్ ఆల్ దోజ్ ప్లేసెస్" అంది.

"ఐ టూ" అతని కళ్ళు దూరంగా

ఎక్కడో చూస్తున్నాయి అతని తప ముందు ఢిల్లీలో ఉండేవాడు "నీకు ఢిల్లీ అంత ఇష్టమా" అంది.

"చాలా"

ఆ తర్వాత యించుమించు గంటపైగా సాగే ఆ ప్రయాణంలో అతనెన్నో చెప్పేవాడు తన పూర్వపు స్మృతులు. స్నేహితులు, తను చేసే అల్లరి కొన్ని, సరదాగా ఉండేవి కొన్ని ఎక్సైటింగ్‌గావుండేవి కొన్ని థ్రిల్లింగ్‌గా వుండేవి మాళవిక మనస్సు తనకి తెలియకుండానే మరురోజు కోసం ఎదురుచూడ్డం మొదలు పెట్టింది. ప్రతిరోజూ ఇద్దరిమధ్యా చనువుని, అండర్ స్టాండింగ్‌ని పెంచుతోంది.

"మాళవికి అంటే అర్థం"

"కాళిదాసు కావ్యనాయిక - అంతే నాకు తెలుసు"

"సుధాంశ్ అంటె తెలుసా"

"ఊహు"

"అందమైన చందమామ"

"కామ-వల్లినైన చందమామ" నవ్వింది. అతను అందంగా వుంటాడు. చురుకుగా వుంటాడు. షివరిగా నవ్వుతాడు. తెలివిగా మాట్లాడతాడు ఫ్రాంక్‌గా జవాబు చెప్తాడు.

మరికొన్నాళ్ళు గడిచాయి ఇప్పుడు ఇద్దరికీ ఏ ఒక్క రోజు చనవు మానుట్టి కాదు బస్సు ఎప్పుడు వస్తుందా అన్న ఆతృత ఆ ఆతృతలో ఉద్వేగం లేదు. కోరిక లేదు ఇక తహ తహ ఆత్మీయుల్ని కలుసుకుంటున్న ఆనంద.

"నేనంటే నీకెందుకిష్టం" అతడడిగిన ప్రశ్నకు ఆమె వద్ద సమాధానం లేదు

ఉదయపు సంధ్యలు, వెన్నెల రాత్రులు, మల్లెలు, సాగర సైకతాలు, మంచి పుస్తకాలు, మధురగీతాలు ఎందుకిష్టం వుంటాయి

"ఊహూ చెప్పలేను"

"పోనీ ఎంత ఇష్టం"

"ముకేష్ పాటలూ, కీట్స్ కవిత్వం.

---

## పాత టైర్ల ఇంధనం !



ఇంధన సహాయంతో టైర్ల ద్వారా... వాహనాల్ని నడపవచ్చు! అది మనకు తెలిసిన విషయమే! అలా కాక పాడయిపోయిన టైర్ల సహాయంతో ఫ్యాక్టరీని కూడా నడపవచ్చునని ఫెడరల్ జర్మనీ అంటోంది. టైర్లతో ఫ్యాక్టరీని నడపడమేమిటా? అని కంగారు పడకండి! టైర్లను కరిగించి, తద్వారా జనించే పొగనూ, వేడినీ వాళ్ళు ఇంధనంగా వాడుకొంటున్నారట! ఏడాదికి దాదాపు ఏభై వేల టన్నుల పాత టైర్లు ఇలా వాడిపోతున్నాయట! మరి మనం కూడా ఇలా చేసేయొచ్చేమో?

—గురు

జేన్ ఆస్టిన్ పుస్తకాలు. బాపు బొమ్మలు. శ్యామ్ బెనగల్ చిత్రాలు—ఇంకా ఇక కా— విప్పి విచ్చని గుండు మల్లెలు మంచి నూజివీడు రసాలు—మా అమ్మ చెప్పే కబుర్లు అంతే ఇష్టం"

"అందులో నువ్వు చెప్పిన సగం నాకు తెలియనే తెలియవు"

"అవేమిటి"

"ఒకటి—నేను యీ ప్రాంతానికి కొత్తను"

రెండు—నేనెక్కువ పుస్తకాలు చదవను"

"మరి ఖాళీ సమయాలు ఏం చేస్తుంటావు"

"ఒంటరిగా కూర్చుని నా గతం నెమరు వేసుకుంటూ వుంటాను. అది నాకు ఎంతో తృప్తి నిస్తుంది"

"కొన్నాళ్ళ తర్వాత నన్నూ అలాగే తలచుకుంటావా"

చాలా సేపు మౌనంగా వూరుకొంది అంది.

అతను మాట్లాడలేదు చాలా సేపు సూటిగా చూస్తుండిపోయాడు

"చెప్పు"

"నువ్వు" గతం క్రింద మారినపుడు గదా ఆ ప్రశ్న.

"అదేమిటి?"

"నువ్వెపుడూ నా జీవితాన్ని వర్తమానం లాగానే అనిపిస్తుంటావు"

మొదట అయోమయంగా తోచింది. తర్వాత అలౌకిక భావన మనస్సంతా ఆక్రమించింది

"థాంక్స్!"

"కానీ నన్ను నువ్వు మర్చిపోతావు కదూ"

"ఊహు"

"ఏమో ఎవరు చెప్పగలరు? పెళ్ళింటి ఆడపిల్లవు నీ మీద మీ వాళ్ళకు చాలా ఆశలుంటాయి. రేపు పెద్ద యెత్తున పెళ్ళి చేస్తారు అపుడు యీ సుధాంశ్"

"ఓ నో! అలా అనకు జీవితంలో మొదటి వ్యక్తుల్ని ఎవరూ మర్చిపోరు. ఎగ్జాక్ట్లీ నేను నేను స్నేహం చేసిన మొట్టమొదటి కుర్రవాడిగా నువ్వు నాకెపుడూ గుర్తుంటావు"

అతను తదేకంగా ఆమె వేపే చూస్తున్నాడు.

కొద్ది సేపట్లో ఆ చూపులు ఆమెకి ఇబ్బందికరంగా అనిపించాయి నడుం వద్ద కొంచెం వంచి రాడ్ పైన ఆనుకుని వున్నాడు. పెదవులపై చిరునవ్వు ఎప్పటిలా వుంది. తెల్లటి ఆ బట్టల్లో నిజంగా బాగున్నాడు. ఆ వంకటం, కొద్ది వంకరగా ఆ నవ్వు, ముఖంపై పడుతున్న జుట్టు ఆ క్షణంలో ఆమె కన్పించింది నిజంగా వెతితే ప్రతి వ్యక్తిలోనూ ఏదో ఒక కోణంలో అందం వుంటుంది. లేక కొంత సాహచర్యం ఏర్పడేటప్పటికి మనం వ్యక్తుల్లో అందాలు వెదకటం మానేస్తామా?

మనసు యెంత విచిత్రమైంది.

ఇతన్నేనా తను వకప్పుడు అందమైన చందమామ కాదు చల్లనైన చంద్రుడు అని అన్నది. ఇష్టం భరించడం ప్రేమించడం ఎంత చక్కగా నేర్పుతుంది అతను చూపులు తిప్పుకోటల్లేదు. ఇంతలో ఎవరో దిగిపోడంతో సీట్లు ఖాళీ అయ్యాయి.

"కూర్చుందామా"

నేలచూపులు చూస్తూ అంది. అతను

నెమ్మదిగా కదిలాడు మొదట మొదట వాళ్ళిద్దరూ అలా కలివిడిగా కూర్చోడం, మాట్లాడటం అందరికీ కొంత ఉత్సుకతగా వుండేది కానీ రాను రాను అది మామూలుగా తోచసాగింది వాళ్ళ చూపుల్లో చంచలత్వం కానీ ఏదో దాయాలన్న తాపత్రయంగానీ ఎవరికీ ఎపుడూ తోచక పోడం వల్లనే!

బస్సు కదులుతోంది. ఆ రోజు ఏదో ఫంక్షనుండి కొద్దిగా ఆలస్యమైంది చీకటి పడింది. వెన్నెల రాత్రవటంతో మనోహరమయిన వెన్నెల జగతి అంతా పరచుకుంటోంది. దూరంగా సముద్రం, ఎగిసి పడుతున్న అలలు–అవి విప్పించే గంభీర నాదం, అక్కడక్కడ చుక్కల్లా మెరుస్తున్న దీపాలు–రేవుకి కొద్ది దూరంలో ఆగిన ఓడల్లో నుండి మిణుకు మిణుకు మంటున్న దీపకాంతి, ఒకే కట్టుగా సన్నగా గీచిన గీతలా సముద్రంలోకి మాయమవుతున్న జాలరుల పడవలు–సౌందర్యమా నిన్ను మించిన దేముడెక్కడున్నాడు?

వెనుకనుండి ఎవరో సన్నగా హమ్ చేస్తున్నారు.

సడన్‌గా అన్నాడు "మైండ్ ఇఫ్ ఐ ఆస్క్ యూ ఫర్ యెకిస్"

మాళవిక తలతిప్పి చూసింది.

అతను తిరిగి రెప్పవాల్చకుండా తన వంకే చూస్తున్నాడు ఆ నిస్సంకోచం, నిర్భయత్వమే అతన్ని అందరిలోకి విలక్షణంగా నిలిపేది. ఆ అడగటంలో తొట్రుపాటు సిగ్గరితనం, తొందర ఏమీలేవు. నిశ్చలంగా వుంది ఆ చూపు. మూడు నాల్గు నెలల క్రితం వరకూ అతను అపరిచితుడు. ఇపుడు ఎవరితోనూ చెప్పుకోలేని విష



యాలా తనతో చెప్పుకోగలదు తన గురించి అతనికి. తన గురించి తనకే తెలియని విషయాలు తప్ప. తను తన పూర్వపు స్నేహితులతో చెప్పుకోలేని ఎన్నో విషయాలు ఎలా చెప్పగలుగుతోంది?

కిటికీలోనుండి బయటికి చూసింది.

దూరంగా కెరటాలపై పడి విరిసే వెన్నెల కిరణాల అనన్యశోభ! సిల్వర్‌లా జాలువారి పడవలు. ఈ వూరు వచ్చినకొత్తలో ఇక్కడికి రావలసి వచ్చినందుకు ఎంత అసహ్యించుకుంది. ఇంత సౌందర్యాన్ని ఈ వూరు ఈ సముద్రతీరంలో, ఎర్ర మట్టిలో కొండంతను దాచుకుందా?

"కోపం వచ్చిందా లేక బాధపడుతున్నావా?" చెవి ప్రక్క సంగీతంలా అతని కంఠం.

మెల్లిగా తలతిప్పి మెల్లగా అతని చేతిని తీసుకుంది.

వెచ్చగా వుంది. మృదువుగా వుంది. ఇంకా గాటునేలని చెయ్యి పట్టేసి మెదిస్తే వెచ్చని రక్తం ఆ చేతికి వుండవలసినంత మృదువుగానూ వెచ్చగానూ వుంచింది.

మెల్లిగా పైకెత్తి పెదవులకు తాకించుకుంది.

అతని కళ్ళు అరగా మూశాయి.

"థాంక్స్" అన్నాడు.

అసలే మెత్తనైన అతని కంఠం మరింత మంద్రంగా, హస్కీగా పలికింది.

"ఏమిటలా అనుకున్నావు"

"ఏమో నన్నలా మాట్లాడకుండా చూస్తూ వూరుకుండిపోతే ఏమనుకున్నావేమో అనుకున్నాను. అందరి ఆడపిల్లలాగానే ప్రతిమగవాడి స్నేహానికి ఇదే చరమాంకం అనుకుని బాధపడ్తావేమోననుకున్నాను."

"లేదు—నిన్ను నమ్మాను."

అతను చాలా సేపు ఆ చేతివంకే చూస్తుండిపోయాడు. ఆ చేతిని నిమురుతూ.

తర్వాత మెల్లగా "నా జీవితంలో ఈ చేతిమీద ఒట్టి నన్ను ఉద్రేకితుణ్ణి చేస్తోంది" మృదువుగా తన పెదవులకి తాకించుకున్నాడు.

"నువ్వంటే నాకందుకే ఇష్టం—నీ సున్నితమైన ప్రవర్తన చూసి. నాకు నీ మాటలూ ఇతరులకర్థం చేసుకునే నీ స్వభావం. ఇంతకు ముందు నేను ఆడపిల్లలతో స్నేహం చెయ్యలేదని కాదు—చెయ్యను. కేవలం వాళ్ళు ఆడపిల్లలు కాబట్టి వాళ్ళతో మాట్లాడటం, అల్లరిచేయటం అదో సరదా అంతే. కానీ యిలా కమ్మ తెమ్మెరలా ఏ స్నేహమూ నన్ను పరవశింపచేయలేదు. డూ యూ రియల్లీ లైక్ మి? (నిజంగా నన్నిష్టపడుతున్నావా?)"

"ఐ లైక్ యూ మై ఫ్రెండ్—ఐ రియల్లీ లైక్ యూ" బుగ్గలెర్రబడుతూ అంది.

మాలతి చేయి వూపుతూ ఆగి వెనుదిరిగి చూసింది.

సుధాకర్ కిటికీలోనుండి తల బయటికి పెట్టి "బై సీయూ టుమారో" అన్నాడు.

అలాగే కొన్నిసేపు చూస్తూ నిలబడిపోయింది.

ఆ రాత్రి పదేపదే జరిగింది గుర్తుకు వస్తోంది. నడుం వద్ద కొద్దిగా వంచి రాడ్‌కి అనుకుని తననే పదేపదే చూసే సుధాకర్! తాను చెయ్యి ముద్దుపెట్టుకున్నప్పుడు అతని కళ్ళలో

కనబడ్డ దీప్తి సంతృప్తి! ఆమెకి వాళ్ళు పరిచయమైన మొదటిరోజు, అతని విమర్శ గుర్తుకు వచ్చాయి. క్రమంగా పరిచయం, స్నేహం, చనువు మనసులో అల్లిబిల్లిగా పురి. సంతోషంగా వుంది. దుఃఖంగానూ వుంది. అతనికంటె చక్కనివాళ్ళున్నారు సరదైన వాళ్ళున్నారు బాగా చదివే వాళ్ళున్నారు. చూసే వాళ్ళకి అట్రాక్షన్ ఏముంది అతనిలో అన్పించవచ్చు. కాని తన మనసు దూదిపింజై తేలిపోతుంది. గంటలకు గంటలు సాగే ఆ సంభాషణల్లో ఉద్వేగం వుండదు ఆవేశం వుండదు కాంక్ష వుండదు. వట్టి ప్రశాంతత చల్లని పిల్లగాలిలో మలిరాగం తీసే ఉప్పుడు కలిగే అనుభూతి.

ఇది ప్రేమా? కాదు. తన మనసూ శరీరమూ కూడా ప్రేమకు సిద్ధం కాలేదు. తొలి యౌవనపు దినాల్లో కలిగే వలపుకి సంకేతం. ఈ 'ఇన్‌ఫాట్యుయేషన్'లో తీయదనం వుంది. విషాదం వుంది. ఈ విషాదం గుండెల్ని సున్నితంగా మెలిపెడుతుంది. కాని ఈ ఇష్టపడటం అనే భావన స్పందన హృదయపుపై అలలని తట్టి లేపుతోంది గాని హృదయాంతరాలలోకి చొచ్చుకొని పోవట్లేదు. ప్రేమకీ-ఇష్టానికీ మధ్యనున్న పొర యెంత పలుచని!

క్రింద తల్లి టేప్ ఆన్ చేసినట్లుంది.

అలలు అలలుగా "తేరీ యాదోం మే హర్ బాత్ సుహావ్ ఆయేగీ - ఉజడే దిన్ ఫిర్ బహార్ లాయేగీ (జ్ఞాపకం లేకుంటే ప్రతియొక్క జ్ఞాపకం వస్తుంటే నువ్వు లేని కాలంలోని ప్రతిక్షణం ఇట్లాగే ఆగిపోతుంది) మహేంద్రర్ గంభీర నాదం తేలివస్తోంది. ఆ సమయం, ఆ ఏకాంతం, ఆ పాట లోలోపలనుండి దుఃఖం తన్నుకు వస్తున్న భావన ఉన్నట్లుండి ఆమెకి అతను మాట్లాడిన మొదటిమాట గుర్తుకు వచ్చింది. "నిన్ను జయించటానికి అర్హులెవ్వరు" అనేలా సాధ్యం? ఇంతమంచి స్నేహితులుగా ఎలా మారిపోయారు, ఈ విచిత్రమైన అనుభవం గిలిగింతలు పెడ్తోంది. గుండెని చీలుస్తోంది. ఆమె కళ్ళనుండి అవిరామంగా

## కొత్త తాళం



రెండుసార్లు పోస్టాఫీసు బయట పెట్టిన తన కొత్త సైకిళ్ళను పోగొట్టుకున్నాడు పోస్ట్‌మాన్ పాపయ్య.

ఇక లాభంలేదని ఓ పాత సైకిల్ని కొని - దానికి కొత్త తాళాన్ని వేయించి - పోస్టాఫీస్ బయట ఉంచి లోపలికి వెళ్ళాడు పాపయ్య.

ఉత్తర్లు ఇవ్వాల్సిన ఉత్తరాల కట్టతో బయటకు వచ్చిన పాపయ్యకు... తన పాత సైకిల్ కన్పించింది కాని... దానికి వేసి ఉన్న కొత్త తాళం మాత్రం కన్పించలేదు!

— జా పీటర్

నీతా కారటం మొదలు పెట్టాయి

మర్నాడు బస్సు ఎక్కుతూనే అతను అన్నాడు "సరిగ్గా నెల"

"ఏమిటి?

"మా పరీక్షలు మొదలవుతాయి ఆపైన నిను తరచూ కలుసుకోడం కుదరదు"

మాళవిక గుండెనెవరో కుదిపినట్లయింది వచ్చేసంవత్సరం అతను లేకుండా ప్రయాణించటమనేది వూహించడానికే కష్టంగా వుంది ఆమెకి దుఃఖం వత్తిడిగా వచ్చింది ఒకేఒక్క నెల మిగిలివుంది అతను తన కుడిచేతివైపు కి తదేకంగా చూసుకుంటున్నాడు ఆమెచూడటం గమనించి "నేనింకా ఆ అనుభూతినుండి తేరుకోలేదు ఐయామ్ స్టిల్ ఫీలింగ్ ఇట్" కృతజ్ఞతగా ఆమె వంక చూశాడు.

"నాకెపుడెపుడు అనిపిస్తూవుంటుంది నీఅంత మంచిపిల్ల నాలాంటి వాడితో ఎలా స్నేహంచేసిందా అని"

"ఛ అదేంమాట నీకేం తక్కువుందని"

"నేను పెద్ద స్నేహస్వభావ మున్నవాణ్ణి కాను ఒకవిధంగా ఇంట్రావర్ట్ ని"

"కావచ్చు కాని నిన్ను చూసిన ఎవరూ అలా అనుకోరు చాలా కలివిడిగా వుంటావు నవ్వుతావు నవ్విస్తావు నీలో మరో మనిషి వున్నాడంటే నమ్మబుద్ధిగాదు"

ఆమెకి రెండు నెలలక్రితం సంఘటన గుర్తుకొచ్చింది.

అంతకుముందురోజు ఫుట్ బాల్ మాచ్ జరిగింది సుధాంశ్ జట్టు నాయకుడుగా ఘనవిజయం సాధించారు. జట్టులోని మిగతా అందరూ అంతెత్తున ఎగురుతూ తుళ్ళుతూ కేరింతలుకొడుతూ వచ్చారు

సుధాంశ్ నాయకత్వాన్ని అందరూ అభినందించారు. సుధాంశ్ మాత్రం చిరునవ్వు నవ్వుతూ ఎప్పటిలా గంభీరంగా వుండిపోయాడు

మాళవికకు ఆశ్చర్యంవేసింది

ఆ వయసుకి అది చాలా ఉదాత్తగా అనిపించింది మిగతా పిల్లలకన్నా అతను విభిన్నంగా తోచాడు కానీ అలా నిండుగా బాలన్స్ డ్ గా ఆ విజయాన్ని స్వీకరించడం ఆమెకెంతో నచ్చింది.

అదే విషయం ప్రస్తావించింది

మొదట పట్టించుకోనట్లు నవ్వి వూరుకున్నాడు

కానీ మాళవిక పదేపదే అంటంతో "నేను పైకి కన్పించేంత సరదామనిషిని కాను మాళవికా ఎందుకో నా జీవితమంతా విషాదం నిండివుందనిపిస్తుంది"

మాళవిక అయోమయంగా చూసింది.

"అలా యెందుకనుకుంటావు. ఈ జీవితంలో చాలా దుఃఖాలు మనకి మనం కల్పించుకునేవే మనం ఏ అద్దంలోనుండి చూస్తే ప్రపంచం ఆరంగులో కనబడ్తుంది"

"కానీ కొన్ని మనచేతులు దాటిపోయినవి వుంటాయి"

చాలాసేపు మౌనంగా వుండిపోయాడు అతను.

"ఇంతవరకూ నా గురించి ఎవరికీ ఎక్కువ తెలియదు

అందరికీ తెలిసింది జాలీ, హాపీగా లక్కీ సుధాంశ్ కానీ మాళవికా ఈ పదిమందిలో తుంటరి ఎదకెప్పుడూ వంటరి... మా నాన్నకి బ్లడ్ కాన్సర్! అసలే అనారోగ్యవంతురాలయిన మా అమ్మకి

యీ విషయం తెలిస్తే గుండాగిపోతుందని బొంబాయి ట్రాన్స్‌ఫర్ అయిందని చెప్పి అక్కడ ఆయన చెల్లెలి దగ్గిరవుండి ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నారు సంగతంతా తెలిసిన మా పినతండ్రి తను గార్డియన్‌గా వ్యవహరిస్తూ నన్ను చదవిస్తున్నాడు"

దూరంగా పిడుగుపడింది

ఎక్కడో ఓ కుక్క భయంకరంగా మొరుగుతోంది చేష్టలుడిగినట్లు అతన్నే చూస్తుండిపోయింది

ఇతడు! ఇతడేం మనిషి? అంత నవ్వుతూ తుళ్ళుతూ ప్రపంచం అంతా తనదేనన్నట్లు ఎలా వుండగలుగుతున్నాడు? తన గుండెలో ఇంత అగ్నిని మోస్తూ పైకి అలా నవ్వే ఇతను...


"సుభాష్!" తడి ఆరిపోయినట్లుంది.

"నువ్వు ఇలా ఇంత సరదాగా ఎలా వుండగలుగుతున్నావు"

"ఏంచెయ్యమంటావు? ఒక్కణ్ణే గదిలో కూర్చుని వెక్కి వెక్కి ఏడవమంటావా? లేక ఎలుగెత్తి ఇది నా దుఃఖం అని అందరికీ చెప్పమంటావా? ఇవేవీ నా కష్టాన్ని సమస్యల్ని తగ్గించవు కదా! చూడు మాళవికా. నేను నీకుమల్లే ఎక్కువ పుస్తకాలు చదవలేదు కాని ఒక్కటి మాత్రం చెప్పగలను మననుంచి సంపదను అందాన్ని ఆరోగ్యాన్ని అన్నిటినీ దూరం చేయగలరేమోకానీ ముఖంపై చిరునవ్వు మాత్రం ఎవరూ తీసి వేయలేరు, దానిముందు మనల్ని సృష్టించిన దేముడుకూడా తల వంచవలసిందే!"

ఆమెకి తను అంతై ఇంతై ఆకాశమంత ఎత్తుకు తను అందుకోలేనంత ఎత్తుకు ఎదిగిపోయినట్లనిపించింది. ఘోషించే సముద్రం, గుండెల్ని కోసే ముఖేష్ పాట గుండెలోని బరువుని పెంచే ఏకాంతం అందే

## రికార్డుల రాష్ట్రం



రికార్డుల్ని సృష్టించే రాష్ట్రం ఏదని ఆలోచిస్తున్నారా? అంత ఆలోచన ఎందుకండీ! అది మన రాష్ట్రమే! మన గవర్నర్ అబ్రహాం గారు దాదాపు రెండు వందల మంది మంత్రుల చేత ప్రమాణ స్వీకారం చేయించి ఓ రికార్డు సృష్టించారు! ఆ తర్వాత ఒక శాసనసభ సభ్యుడు (డా॥ చెన్నారెడ్డి), ఒక రాజ్యసభ సభ్యుడు (శ్రీ అంజయ్య), ఒక శాసన మండలి సభ్యుడు (శ్రీ భవనం) ఒక లోకసభ సభ్యుడు (శ్రీ విజయభాస్కర్) మన రాష్ట్రానికి అయిదేళ్ళలో ముఖ్యమంత్రులయ్యారు. ఇలా దేశంలోని నాలుగు ముఖ్యమైన సభలనుండి వరుస ముఖ్యమంత్రి కావడం ఇదే మొదటిసారేమో?

—గురు

అతనికి దీక్షమో ఆమెకి మొదటిసారిగా తెలిసింది

"యూ ఆర్ గ్రేట్ మై ఫ్రెండ్—యూ ఆర్ టెరిబుల్—యూ ఆర్ గాడ్ ఎట్ లవబుల్ నాట్ ఓన్లీ లవబుల్ బట్ ఎడోరబుల్ (నువ్వు విషాద జీవివి అయినా ప్రేమింపదగ్గవాడివి — ప్రేమించడమే కాదు ఆరాధించదగ్గవాడివి) అని వ్రాసుకుంది రహస్యంగా.

అది గుర్తుకొచ్చి అతనివంక ఆరాధనగా చూసింది. అతడు గమనించలేదు చెప్పుకుపోతున్నాడు

"నా బ్రతుకు చిన్నదే కానీ ఇప్పటికే చాలా నడివయసులు గడిచాయి నీస్నేహం శీతలకిరణంలా సేదదీర్చింది అంటే నమ్ముతావా"

"నమ్ముతాను"

"నేనెప్పుడూ నా స్నేహితులకు మిస్టరీలాగానే మిగిలిపోతుండేవాడిని. అలాటిది నాకు తెలియకుండానే నాగురించి నీకు ఎన్నో విషయాలు చెప్పుకొచ్చాను నువ్వు నన్ను అర్థంచేసుకున్నావనే అనుకుంటున్నాను"

ఆమె తలవూపింది ఆక్షణంలో యుగయుగాల సాహచర్యపు సుగంధం వాళ్ళనలుముకుంది.

"ఎప్పుడైనా నేను గుర్తొచ్చినప్పుడు నీకేమనిపిస్తుంది" అతను కొద్దిసేపు ఆగి అన్నాడు

"ఎంతో విచిత్రంగా. తమాషాగా వుంటుంది నేనింతకుపూర్వం ఏ అబ్బాయితోనూ స్నేహం చెయ్యలేదు. నేనింతకుముందు చదివిన స్కూలూ, పెరిగిన వాతావరణం చాలా క్రమబద్ధమైనవి"

"ఇలా జరిగినందుకు బాధపడుతున్నావా"

"లేదు ఊహలకు నేనూహించనిది. కానీ బాధకలిగించేది మాత్రంకాదు ఇంత స్వల్పవ్యవధిలో మనం ఎలా ఇంత దగ్గరయ్యామా అనిపిస్తుంటుంది"

బస్సులో మిగతా అంతా గోలగోలగా అరుస్తున్నారు. వాళ్ళకిమాత్రం యీ ప్రపంచానికి దూరంగా విసిరివేయబడ్డట్టుగావుంది. కొద్దిమౌనం తర్వాత—


"నా స్వయం నిర్ణయశక్తి. టేస్ట్ (అభిరుచి) మరీ చమత్కారం అని నేను అనుకోను. ఒక వ్యక్తి సన్నిహితంగా వచ్చినప్పుడు మాత్రమే ఆ వ్యక్తిలోని దౌర్బల్యాలు కాని, ఔన్నత్యాలు కానీ బాగా అర్థం అవుతాయి ఇతరులకి కన్పించే రూపం వేరు అందులో పరిపూర్ణత వుండదు" అంది

"నీకు నామీదవున్న నమ్మకానికి. నీ సమీక్షాకారిత్వానికి (analysis) నాకృతజ్ఞతలు" సంతృప్తిగా అన్నాడు అతను. చాలాసేపు మౌనం రాజ్యంచేసింది ఇక మాట్లాడుకోడానికి మాటలే లేనట్టు అన్ని ప్రశ్నలకూ నిశ్శబ్దమే సమాధానం అన్నట్టు ఉండిపోయారిద్దరూ ఎంతోకాలం ముందుకు పరుగెత్తిపోయినట్లుగా అతను హఠాత్తుగా—

"మాట్లాడు మాళవికా మాట్లాడు ఏమైనా మాట్లాడు ఈమధ్య బస్సు మరీ తొందరగా పరిగెడుతోంది కదూ. స్టాపు తొందరగా వచ్చేస్తోంది" అన్నాడు

మాళవికకు నవ్వు వచ్చింది అదే దూరం అదే కాలం స్నేహం యింత సజీవమైంది యింత చైతన్యవంతమయింది ఎందుకో ప్రపంచం ఆ స్నేహాన్ని అసహ

జీ.గా అసత్యంగా తలుస్తుంది ఆక్షణంలో ఆమెకి ఆ స్నేహం కోసం చచ్చిపోవాలని పించింది. అంతా ఎమోషనల్ అనుకో వచ్చు కానీ ఆ మధురబంధంలో యెంత తియ్యదనం, శక్తి దైవత్వం, వెలుగు, థ్రిల్, ఆనందం, ఎక్సైట్‌మెంట్. విగర్ చేదు ఎందరికి తెలుసు! ఆటంలో చెట్లు ఆకులు రాలిపోయినట్లు, సూర్యుడు పొద్దు వాలికి జారిపోయినట్లు ఒకనాడే యవ్వనం గతించిపోతుంది. అపుడు వెనక్కి తిరిగి చూసుకుంటే జీవితం నిస్సారంగా వృధ కూడదు యెడారిలా తోచకూడదు. వార్ధ క్యాన్ని వెయి గుభాళింపులతో ఆహ్వానించ గలగాలి ఎంతయుండికీ అనుభూతి అవ గాహన. సరిగ్గా నెలరోజులు ; ఆ తర్వాత అతనెవరో ; తనెవరో! చదువు, భవి ష్యత్ గూర్చి ప్రణాళికలు, ఉద్యోగం, వివాహం, పిల్లలు జీవితం యెంతు నిడు పైనది. ఒక్కసారిగా మాధవిక గుండెల్లో గుబులు ఆవిరించింది ఇది ప్రేమకాదు. ఈ యిష్టానికి ఒక స్పష్టమైన రూపులేదు. ఇకపై అతనిని ఎక్కువగా చూడటం పడదు అనే ఆలోచన తినేస్తోంది. అలా అని జీవితం అంతా అతనివెంట నడవలేదు తన జీవితం గురించి భవిష్యత్తు గూర్చి తన అభిప్రాయాలు తనకున్నాయి. ఈ కొద్ది పాటి కలయిక మిగిల్చిన అనుభూతి, తీయదనం, విషాదం ఇదో అపురూపమైన అనుభవ రేపు తనని జీవితం ఎక్కడికో తీసుకుపోతుంది. బహుశా అతనిని తిరిగి కలుసుకోలేక పోవచ్చు కూడా. అయినా తన గుండె మారుమూలల నుండి "సుధాంశ్" అనే మంచి స్నేహితుడుండేవాడు అని మారుమ్రోగుతూనే వుంటుంది. తీయని అనుభవం దేవుని పరిచయం ఏ కవి వాక్యాలు ఇవి తీయనైన విషాద సంగీతం



తనకి ఆనందాన్ని మిగులుస్తుందా? కన్నె హృదయంలా తెల్లకాగితంలా వుండాలిట అందుపై కొన్ని సిరా చుక్కలుపడ్డాయి. రేపు తనూ భర్తా పిల్లలతో హాయిగా వుండే వేళ తన్నలుముకునే ఈ స్మృతి పరిమళం ఎటువంటి రూపుదాలుస్తుందో? భగవంతుడా!

సున్నితమైన శరీరమే కాక ఆడవానికి సున్నితమైన గుండె నెందుకిచ్చావయ్యా ఈ గులాబిపూమెత్తదనంమాటున వివేకం అనే ముల్లెందుకు పెట్టావయ్యా ఇది ప్రేమ అని తనను తను నమ్మించుకుని అతనిని నమ్మించగలిగితే యెంత బాగుండును! కాని ప్రేమకీ- తొలివలపుకి మధ్యగల ఆ సున్నితమైన తేడా, తేడా తనకి బాగా తెలుసు అలా నమ్మించాలనుకోడం తనని తాను వంచించుకోడమే కాక అతన్ని వంచించడమే అవుతుంది

తప్పదు! ఈ కలయిక మిగిల్చే ఆనందం తృప్తితో పాటు అది మిగిల్చే జ్వాల. భర్తీ కాలేని లోటు వంటరితనంలో తనకు తప్పవు అయినా యిందులో ఎక్కడో పరిపూర్ణత వుందనిపిస్తోంది. కారంతోపాటు పూలకపుల్లలా కొట్టుకుపోడంకన్నా యీ విలక్షణత తనకు సంతృప్తినే మిగులుస్తోంది

సుహాంశ్! ప్రతి ఆకర్షణా వికర్షణలోంచే జనిస్తుందా? ఒకప్పుడు తనని సూటిగా విమర్శించిన మనిషి, ఏడిపించిన మనిషి తనంటే పట్టనట్లున్న మనిషి ఇపుడు తన ఆలోచనలో భాగం — అనుభవంలో భాగం—

"మొదటిసారిగా నా గుండె తలుపుతట్టిన స్నేహితుడా! ఆ క్షణంలో అతి
సున్నితంగా ప్రకంపించిన నా గుండె
లయను తప్పకుండా నీ జ్ఞాపకం
మోసుకొస్తూనే వుంటుంది.
ఈ గుర్తు, ఈ ఛాయ నన్నెప్పటికీ
విడదు అది మధురమైనా-
విషాదమైనా-
నిన్ను నేనెంత పోగొట్టుకుంటానో
ఎలా నీకు చెప్పను నేస్తం!
నాలో చెలరేగే ప్రతి ఆలోచనా తరంగాన్నీ
నాకు నచ్చిన పాటలీ
మనస్సుకి పట్టిన సంఘటనలని
పంచుకున్న మిత్రుడా!
నివ్వు లేని శూన్యాన్ని దేంతో పూరించను?
ఇకపై నీవుండవన్న ఆలోచనా
ఇకపై మనం కలవమన్న భావనా
కేవలం యీ జ్ఞాపకం మాత్రమే
సజీవమైందన్న తలపూ
నన్నెంత వివశను చేస్తున్నాయో
ఎలా చెప్పను?
ఐ మిస్ యూ రియల్లీ మై ఫ్రెండ్!
ఐ రియల్లీ మిస్ యూ!!!

అంకితం!
ఇపుడే విరుస్తున్న మొగ్గలు
"పటి యువతులు" నా పిల్లలు
అరవింద, యామిని, శిరీష కు;
ప్రేమకూ- ఇన్‌ఫాట్యుయేషన్‌కు గల
తేడా మీకు బాగా తెలుసు.

అలాగే
భవిష్యత్‌లో
అభిమానానికీ, వ్యామోహానికి
మధ్యగల భయంకరమైన
అఘాతం మీకు తెలియాలని
ఆశిస్తూ - అమ్మ!